5

# జర్నలిస్ట్ వార్త

TELTEL/2023/87607

తెలుగు దిన పత్రిక

అనుక్షణం ప్రజల పక్షం...



మొదలైన హైదరాబాద్ ఎగ్జిబిషన్

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 1 సంచిక - 329 శనివారం 4 జనవరి 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## ప్రతి గ్రామం నుంచి మండల కేంద్రానికి

# బిటి రోడ్డు



- వీలైనంత త్వరగా ట్రిపుల్ ఆర్ భూసేకరణ
- నాగ్‌పూర్ నుంచి విజయవాడ కారిడార్‌లో త్వరగాపూర్తి
- అటవీ, ఆర్ అండ్ బి అధికారులతో సమన్వయం
- రెండు శాఖల్లో ఒక్కో అధికారి నియామకం
- రీజినల్ రింగ్ రడ్డుపై సమీక్షలో సిఎం రేవంత్

2లో.

# చైనాలో కొత్త వైరస్

## అప్రమత్తం అయిన భారత ప్రభుత్వం



న్యూఢిల్లీ,జనవరి03(జర్నలిస్ట్ వార్త): చైనాలో వైరస్ పేరు హ్యూమన్ మెటానిమోవైరస్ (హెచ్ఎంపీవీ) కలకలం సృష్టిస్తోంది. అది చైనాలో ఈ వైరస్ శరవేగంగా విస్తరిస్తోంది. దీంతో చైనా ఆసుపత్రులు..ఈ వైరస్ బాధితులతో కిటకిటలాడుతోన్నాయి. ఈ నేపథ్యంలో భారత్ అప్రమత్తమైంది. ఈ వైరస్ వ్యాప్తిపై దృష్టి కేంద్రీకరించాలంటూ నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ ను కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ శుక్రవారం ఆదేశించింది. శ్వాస కోశ లక్షణాలు, ఇతర ఫ్లూ కేసులను నిశితంగా పరిశీలించాలని ఆదేశాల్లో స్పష్టం చేసింది. మరోవైపు ఈ వైరస్ శరవేగంగా వ్యాపిస్తోన్న నేపథ్యంలో అంతర్జాతీయ ఏజెన్సీలతో భారత ప్రభుత్వం సంప్రదింపులు జరుపుతోంది. ఫ్లూ, ఇతర శ్వాస కోశ ఇన్ఫెక్షన్ల మాదిరిగా ఉంటాయని వైద్యులు వెల్లడిస్తున్నారు. దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడగా ఉండడంతోపాటు శ్వాస తీసుకోవడం

మిగతాది 2లో...



## అల్లు అర్జున్ కు భారీ ఊరట...

రెగ్యులర్ బెయిల్ మంజూరు
సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో బన్నీకి భారీ ఊరట
రూ. 50 వేల రెండు పూచీకత్తులు సమర్పించాలని ఆదేశం

2లో

## గత పదేళ్లలో పేదల కోసం

# 4 కోట్ల ఇళ్లు కట్టాం

- నా కోసం నేనో ఇల్లు కట్టుకోలేదనే విషయం దేశానికి తెలుసు: ప్రధాని మోదీ
- మేం అద్దాల మేడలో ఉండటం లేదన్న ప్రధాని
- పదేళ్లుగా ఢిల్లీని ఓ విపత్తు చుట్టుకుందన్న ప్రధాని
- బీజేపీలోనే అసలైన విపత్తు ఉందన్న కేజ్రీవాల్



న్యూఢిల్లీ,జనవరి03(జర్నలిస్ట్ వార్త): తన కోసం ఇల్లు కట్టుకోలేదన్న విషయం దేశం మొత్తానికి తెలుసని, కానీ గత పదేళ్లలో పేదల కోసం 4 కోట్ల ఇళ్లు నిర్మించి వారి కలలను సాకారం చేశామని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఈరోజు ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్మించిన పలు నివాస సముదాయాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తాము నాలుగు కోట్ల మందికి ఇళ్లు కట్టించామని... కానీ తానేమీ అద్దాల మేడలో ఉండటం లేదన్నారు. మిగతాది 2లో...

## కర్ణాటకలో ఆర్టీసీ బస్సుల్లో ఏపీ మంత్రులు



2లో

- మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం
- ఎన్నికల వేళ హామీ ఇచ్చిన కూటమి
- మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేసిన సీఎం
- అధ్యయనం నిమిత్తం కర్ణాటకలో ఏపీ మంత్రులు
- కర్ణాటకలో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం

## రైతులు యాచించాలని రేవంత్‌రెడ్డి కుట్ర

### రైతుబంధు పథకాన్ని కాంగ్రెస్ బొంద పెట్టింది : కేటీఆర్



హైదరాబాద్,జనవరి03(జర్నలిస్ట్ వార్త): కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతుబంధు పథకాన్ని బొంద పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. రైతులు యాచించాలని రేవంత్ రెడ్డి అంటున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు..తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో 2014లో టీఆర్ఎస్ ప్రభుత్వం రైతును రాజు చేయాలని, వ్యవసాయాన్ని స్థిరికరించాలని, ఎవరూ ఆలోచించని విధంగా విప్లవాత్మకమైన పథకానికి రూపకల్పన చేశారు. రైతుల మీద ప్రేమ ఉండే నాయకుడు కాబట్టి.. కేసీఆర్ రైతుకు పెట్టుబడి ఇవ్వాలని ఆలోచన చేశారు. దాన్ని అమలు చేశారు. ఒకసారి కాదు.. వరుసగా 11 సీజన్లకు దరఖాస్తు, దండం పెట్టే అక్కర్లేకుండా.. నేరుగా వారి ఖాతాల్లో నిధులు జమ చేశారు. రూ. 73 వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశారు కేసీఆర్. 12వ సీజన్ వేసేందుకు పైసలు జమ చేశాం. దిక్కుమాలిన కాంగ్రెస్ పార్టీ ఈసీకి ఉత్తరం రాసి ఆపారు అని కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఏడాది దాటిపోయినా రైతుబంధు రూపంలో రూపాయి కూడా రైతులకు ఇవ్వలేదు. 12వ సీజన్ కింద రూ. 7500 కోట్లు మేమే వేసేటోళ్లం. మేం దాచిపెట్టిన రూ. 7500 కోట్లను వాళ్లు రైతుల ఖాతాల్లో వేశారు. కొత్తగా ఇవ్వకపోగా.. వరంగల్‌లో రైతు డిక్లరేషన్ పేరిట బిల్డప్ ఇచ్చారు. రైతులను రాజులను చేస్తాం అని రాహుల్ గాంధీ చేత ఉపన్యాసాలు ఇప్పించారు.

## బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా మంత్రి శ్రీధర్ బాబు



క్రీడల ప్రోత్సాహానికి ప్రత్యేక ప్రణాళిక ఉందని వెల్లడి
క్రీడలను ప్రోత్సహించడానికి స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు

2లో.

## కెటిఆర్‌కు ఎసిబి నోటీసులు



- 6న విచారణకు హాజరు కావాలని ఆదేశం
- ఇప్పటికే 7న విచారణకు రావాలని ఇడి నోటీసులు
- అర్వింద్ కుమార్, బిఎల్ఎన్‌రెడ్డికి నోటీసులు జారీ చేసిన ఎసిబి
- 8, 10 తేదీల్లో విచారణకు రావాలని స్పష్టీకరణ

2లో.

# మెడికల్ సీట్లు ఖాళీగా ఉండడానికి వీల్లేదు

## రాష్ట్రాలకు సుప్రీం కీలక ఆదేశాలు



న్యూఢిల్లీ,జనవరి03(జర్నలిస్ట్ వార్త): వైద్య కళాశాలల్లో మెడికల్ సీట్లు ఖాళీగా ఉండటానికి వీల్లేదని ,మెడికల్ సీట్లకు సంబంధించి సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వాలతో సహా ఇతర భాగస్వామ్య పక్షాలతో చర్చలు జరిపి చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని ఆదేశించింది. దీనిపై ఏర్పాటు చేసిన కమిటీ సిఫార్సులను పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. వైద్య విద్యకు సంబంధించి సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో దాదాపు వెయ్యికి పైగా సీట్లు ఖాళీగా ఉండటంపై ఏప్రిల్ 2023లో సుప్రీం కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. ఓ వైపు సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో వైద్యుల కొరత ఉండటం, మరోవైపు ఇలా సీట్లు మిగిలిపోవడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. దీంతో చర్యలు చేపట్టిన కేంద్ర ప్రభుత్వం.. ఈ అంశంపై అధ్యయనం చేసేందుకు డైరెక్టర్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ అధ్యక్షతన అన్ని రాష్ట్రాలు, ప్రైవేటు మెడికల్ కాలేజీల ప్రతినిధులతో ఓ కమిటీ ఏర్పాటు చేసింది. ఈ కమిటీ తాజాగా కొన్ని సిఫార్సులు చేయడంతో ఇదే విషయాన్ని సుప్రీం కోర్టుకు కేంద్ర ప్రభుత్వం తెలియజేసింది. ఈ అంశానికి సంబంధించిన పిటిషన్‌ను నేడు విచారించిన జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం.. మెడికల్ సీట్లు ఖాళీగా ఉండకూడదని స్పష్టం చేసింది. వివిధ భాగస్వామ్య పక్షాలతో సమావేశం ఏర్పాటు చేసి, ఆ తర్వాత ఓ కచ్చితమైన ప్రతిపాదనతో వస్తే బాగుంటుందని అభిప్రాయపడింది. ఈ మేరకు కేంద్రాన్ని ఆదేశించిన న్యాయస్థానం.. మూడు నెలల్లో పూర్తి చేయాలని పేర్కొంటూ తదుపరి విచారణ ఏప్రిల్‌లో చేపడతామని తెలిపింది.

# గత పదేళ్లలో పేదల కోసం 4 కోట్ల ఇళ్లు కట్టాం

(మొదటి పేజి తరువాయి)

ఢిల్లీ ప్రజలకు సౌకర్యాలు కల్పించడంలో ఆమ్ ఆద్మీ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఈ ప్రభుత్వం లిక్కర్, స్కూల్, పొల్యూషన్ స్కాంలకు పాల్పడిందని విమర్శించారు. బహిరంగంగానే అవినీతికి పాల్పడుతున్నారన్నారు. గత పదేళ్లుగా ఢిల్లీని ఓ విపత్తు చుట్టుముట్టిందని ఆమ్ ఆద్మీ పార్టీని ఉద్దేశించి అన్నారు. ఇప్పుడు ప్రజలు ఆ విపత్తుకు వ్యతిరేకంగా పోరాడేందుకు సిద్ధమయ్యారని వ్యాఖ్యానించారు.

**బీజేపీలోనే అసలైన విపత్తు: కేజ్రీవాల్:** అసలైన విపత్తు బీజేపీలోనే ఉందంటూ ప్రధాని మోదీకి మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ కౌంటర్ ఇచ్చారు. ఢిల్లీలో విపత్తు లేదని, బీజేపీలోనే ఉందన్నారు. అసలు బీజేపీకి ఢిల్లీలో సీఎం అభ్యర్థి లేరని, ఆ పార్టీకి ఎలాంటి విజన్ లేదని, ఢిల్లీ ఎన్నికలకు సంబంధించి ఆ పార్టీకి అసలు అజెండానే లేదని కేజ్రీవాల్ మూడు పాయింట్లతో విమర్శలు గుప్పించారు. వేల కోట్లతో భవనం నిర్మించుకున్న వ్యక్తి... వేల కోట్లతో విమానంలో తిరిగే వ్యక్తి... లక్షల విలువ చేసే సూట్ ధరించే వ్యక్తి నుంచి అద్దాల మేడ ప్రస్తావన రావడం విడ్డూరంగా ఉందన్నారు.

# కర్ణాటకలో ఆర్టీసీ బస్సుల్లో ఏపీ మంత్రులు

జనవరి 3: ప్రజావినికిడి:

ఏపీలో తాము అధికారంలోకి వస్తే మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే సౌకర్యం కల్పిస్తామని టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ఎన్నికల హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఆ హామీని నెరవేర్చేందుకు సీఎం చంద్రబాబు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశారు. కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణ పథకం అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, అధ్యయనం నిమిత్తం ఏపీ మంత్రివర్గ ఉపసంఘం కర్ణాటకలో పర్యాటిస్తోంది. మంత్రివర్గ ఉపసంఘం సభ్యులైన రాష్ట్ర రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఏపీ హోంమంత్రి అనిత, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి నేడు కర్ణాటక మంత్రి రామలింగారెడ్డిని, కర్ణాటక అధికారులను కలిశారు. వారితో సమావేశమై మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అమలుపై చర్చించారు. కర్ణాటకలో పర్యటన సందర్భంగా ఏపీ మంత్రులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారు. ఉచిత ప్రయాణంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే సమగ్ర నివేదికను సీఎం చంద్రబాబుకు సమర్పించనున్నారు.

# అల్లు అర్జున్ కు భారీ ఊరట...

## రెగ్యులర్ బెయిల్ మంజూరు

జనవరి03(జర్నలిస్ట్ వార్త):

టాలీవుడ్ స్టార్ హీరో అల్లు అర్జున్ కు నాంపల్లి కోర్టు భారీ ఊరటను కల్పించింది. సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో షరతులతో కూడిన రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది. రూ. 50 వేల రెండు పూచీకత్తులు సమర్పించాలని ఆదేశించింది. రిమాండ్ ముగిసిన నేపథ్యంలో ఇటీవల జరిగిన కోర్టు విచారణకు అల్లు అర్జున్ వర్చువల్ గా హాజరయ్యారు. అదే రోజున రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ ఆయన తరపు న్యాయవాదులు పిటిషన్ వేశారు. రెగ్యులర్ పిటిషన్ పై విచారణ జరిపిన కోర్టు ఈరోజు తీర్పును వెలువరించింది. బన్నీకి రెగ్యులర్ బెయిల్ మంజూరు కావడంతో ఆయన కుటుంబ సభ్యులు, అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు.కాగా, బెయిల్ మంజూరు సందర్భంగా కోర్టు అల్లు అర్జున్ కు పలు షరతులు విధించింది. ప్రతి ఆదివారం చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ లో హాజరుకావాలని ఆదేశించింది. ఈ కేసులో సాక్షులను ప్రభావితం చేయరాదని స్పష్టం చేసింది. ఈ మేరకు అల్లు అర్జున్ తరపు న్యాయవాది అశోక్ రెడ్డి వెల్లడించారు.

# చైనాలో కొత్త వైరస్

(మొదటి పేజి తరువాయి)

ఇబ్బందిగా ఉంటుందని వివరిస్తున్నారు. అయితే వైరస్ తీవ్రత అధికంగా ఉంటే.. బ్రాంకైటిస్, నిమోనియాకు దారి తీయవచ్చని చెబుతున్నారు. ఇక ఈ వైరస్ సోకితే.. వ్యాధి లక్షణాలు బయటపడడానికి మూడు నుంచి ఆరో రోజుల వ్యవధి పడుతుందని అంటున్నారు. కానీ ఈ వైరస్.. చిన్నారులు, వృద్ధులు, రోగ నిరోధక శక్తి లేని వారికి సోకే అవకాశమున్నట్లు పలు వైద్య సంస్థలు ఇప్పటికే స్పష్టం చేశాయి.వైరస్ వ్యాపించిన ప్రాంతాలను తాకిన తర్వాత నోరు, ముక్కు, కళ్లను తాకితే ఈ వైరస్ వ్యాప్తి చెందుతోంది.

# బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్,జనవరి03(జర్నలిస్ట్ వార్త):



తమ ప్రభుత్వం క్రీడల ప్రోత్సాహానికి ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు వెళ్తుందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి క్రీడలను ప్రోత్సహించడానికి స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు సంకల్పించారని చెప్పారు. గ్రామీణ ప్రతిభను వెలికి తీయడానికి ప్రయత్నం చేస్తున్నామన్నారు. దీర్ఘకాలిక ప్రణాళికలు తయారు చేస్తున్నామని చెప్పారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా మంత్రి శ్రీధర్ బాబును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ధన్యవాదాలు తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబును భారత బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ పు÷-లలెల గోపీచంద్, బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... బ్యాడ్మింటన్‌ను ప్రోత్సహించాలని పు÷-లలెల గోపీచంద్ అకాడమీ ఏర్పాటు చేశారని చెప్పారు. అనేకమంది క్రీడాకారులను తయారు చేసిన ఘనత గోపీచంద్ అకాడమీది అని తెలిపారు. బ్యాడ్మింటన్ ప్రోత్సాహానికి కూడా తాము ప్లాన్ చేస్తున్నామని తెలిపారు. ఈ నెల 3వ తేదీనుంచి 10వ తేదీవరకు ఆల్ ఇండియా జూనియర్ ర్యాంకింగ్ టోర్నమెంట్ జరుగుతుందని వివరించారు. గచ్చిబౌలి స్టేడియంలో ఈ టోర్నమెంట్ జరుగుగుందని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. దేశంలో బ్యాడ్మింటన్‌కు మంచి గ్రోత్ ఉందని.. వచ్చే ఏడాది నుంచి అంతర్జాతీయ టోర్నమెంట్లు నిర్వహిస్తామని భారత బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ పు÷-లలెల గోపీచంద్ తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో అండర్ 19 ఆల్ ఇండియా జూనియర్, ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ బ్రోచర్‌ను మంత్రి శ్రీధర్ బాబు లాంఛ్ చేశారు. ఈ సందర్భంగా పు÷-లలెల గోపీచంద్ మాట్లాడారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్‌కు మంత్రి శ్రీధర్ బాబు ప్రెసిడెంట్ అయ్యాక మొదటిసారి కలిశామని అన్నారు. ఈరోజు నుంచి జనవరి 10వ తేదీ వరకు ఆల్ ఇండియా జూనియర్ ర్యాంక్ టోర్నమెంట్ జరుగుతుందని తెలిపారు. 7వ తేదీన మంత్రి శ్రీధర్ బాబు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని అన్నారు. స్పోర్ట్స్ యూనివర్సిటీ పెట్టాలనే నిర్ణయం మంచిదని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో పోటీపడే క్రీడాకారులకు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అవసరమని చెప్పారు. క్రీడాకారులకు ఉద్యోగాలు, ప్రోత్సాహకాలు ఇస్తే బాగుంటుందని అన్నారు. స్పోర్ట్స్‌పై విధిస్తున్న జీఎస్టీ తీసివేస్తే బాగుంటుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జీఎస్టీ తీసివేస్తే క్రీడాకారుల తయారీకి ప్రోత్సహించినట్లుగా ఉంటుందని పుల్లెల గోపిచంద్ పేర్కొన్నారు.

# ప్రతి గ్రామం నుంచి మండల కేంద్రానికి బిటి రోడ్డు

హైదరాబాద్,జనవరి03(జర్నలిస్ట్ వార్త):

రీజినల్ రింగ్ రోడ్డు కోసం భూసేకరణ పక్రియ వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. నాగ్‌పూర్ నుంచి విజయవాడ కారిడార్ కోసం జిల్లాల్లో అసంపూర్తిగా మిగిలిన భూసేకరణ పక్రియను సంక్రాంతిలోగా పూర్తి చేయాలని సీఎం స్పష్టం చేశారు.సచివాలయంలో ఆర్ఆర్ఆర్, జాతీయ, రాష్ట్ర రహదారులపై అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. భూ సేకరణపై అటవీ శాఖ పరిధిలో సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. అటవీ, ఆర్అండ్‌బీ శాఖలు సమన్వయంతో ముందుకు వెళ్లాలని, రెండు శాఖలు ప్రత్యేక అధికారులను నియమించాలని రేవంత్‌రెడ్డి సూచించారు. రాష్ట్రంలో ప్రతి గ్రామం నుంచి మండల కేంద్రానికి బీటీ రోడ్డు ఉండాల్సిందేనని సీఎం స్పష్టం చేశారు. భవిష్యత్ అవసరాలను పరిగణనలోకి తీసుకొని రోడ్డు వెడల్పు ఉండేలా డిజైన్ చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం కోసం విడతల వారీగా నిధులు విడుదల చేయాలని సీఎం ఆదేశించారు. నాగ్ పూర్-విజయవాడ కారిడార్‌కు సంబంధించి తెలంగాణ జిల్లాల్లో అసంపూర్తిగా మిగిలిన భూసేకరణ పక్రియను సంక్రాంతిలోగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అటవీశాఖ పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. అటవీశాఖ, ఆర్ అండ్ బీ శాఖలు సమన్వయంతో ముందుకు వెళ్లాలని,రెండు శాఖల్లో ఒక్కో అధికారిని ఇందుకు ప్రత్యేకంగా నియమించాలని సూచించారు. రెండు శాఖలు సమావేశమై సంబంధిత శాఖల పరిధిలోని భూసేకరణ పక్రియను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో ప్రతీ గ్రామం నుంచి మండల కేంద్రానికి బీటీ రోడ్డు ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రోడ్డు వెడల్పు ఉండే విధంగా డిజైన్ చేయాలని సూచించారు. కొత్త గ్రామపంచాయతీలతో సహా ప్రతీ గ్రామం నుంచి మండల కేంద్రానికి బీటీ రోడ్డు ఉండాల్సిందేనని ఆదేశించారు. ఇందుకు సంబంధించి విడతల వారీగా నిధులు విడుదల చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇక ఏ గ్రామానికి రోడ్డు లేదనే మాట వినబడొద్దని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రులు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కొండా సురేఖ, సీతక్క పాల్గొన్నారు.

# సమాజంలో మాదిగలను ఐక్యం చేయడమే లక్ష్యం

## - మాదిగల ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దె రవీందర్

**- ఘనంగా మాదిగ ఐక్య సంక్షేమ సంఘం(మాస్)ప్రథమ వార్షికోత్సవం**
**- లోగో ఆవిష్కరించిన ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్**
**- యూనియన్ కన్వీనర్ బంక దానయ్య**
**- వీసీకే పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జిలకర శ్రీనివాస్**




హన్మకొండ/జనవరి 3,(జర్నలిస్ట్ వార్త): మాదిగ ఐక్య సంక్షేమ సంఘం ప్రథమ వార్షికోత్సవం హన్మకొండలోని హరిత కాకతీయ హోటల్లో రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటగా మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం మాదిగ ఐక్య సంక్షేమ సంఘం (మాస్) లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెపాక రవీందర్ మాట్లాడుతూ సమాజంలో మాదిగ జాతి ఐక్యం అయ్యేంత వరకు మాదిగ సంక్షేమ సంఘం అంకిత భావంతో నిరంతరం శ్రమిస్తుందని అన్నారు. మాస్ రాష్ట్ర కార్యవర్గం సంఘం యొక్క లక్ష్యాలు అన్నారు. మాదిగ జాతి అభ్యున్నతి కోసం చేయవలసిన విధి విధానాలపై సుధీర్ఘంగా చర్చించారు. రాష్ట్ర నాయకత్వం పలు కీలక విషయాలపై మాదిగ ఐక్య సంక్షేమ సంఘ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. రానున్న రోజులలో అందరిని కలుపుకొని రాజీ లేని పోరాటం చేస్తామని తెలిపారు. కచ్చితంగా ఏబిసీడి వర్గీకరణ జరిగే వరకు తమ పోరాటం ఆగదని తెలియజేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, అసెంబ్లీలో వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టి, మాదిగ జాతికి తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రముఖ రచయిత వాగ్గేయకారులు మచ్చ దేవేందర్ మాదిగల ఐక్య సంక్షేమ సంఘానికి రాసిన పాటను పాడి వినిపించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇమ్మడి పవిత్రన్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి జన్ను నర్సయ్య, ఉపాధ్యక్షులు రామ్ సారయ్య, ఆర్ఎస్పి జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, జనగామ జిల్లా అధ్యక్షులు గాదే సుధాకర్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఇమ్మడి కిరణ్, రాష్ట్ర కమిటీ సభ్యులు మారేపల్లి ఎల్లయ్య, కుమార్, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు కంజర్ల మహేష్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ రాష్ట్ర కన్వీనర్ ఇమ్మడి దయాకర్, కాంగ్రెస్ నాయకులు జక్కి శ్రీకాంత్, మహేష్, మాదిగ ఫోరం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు వేల్పుల రత్నం, ఈరెల్లి శ్రీనివాస్, మరిపట్ల అంజయ్య, సంకినేని సుధాకర్, చిలుముల రమేష్, బాబు, తూళ్ళ అనిల్ తదితరులు పాల్గొన్నారు.




# కెటిఆర్‌కు ఎసిబి నోటీసులు

హైదరాబాద్ జనవరి03(జర్నలిస్ట్ వార్త):ఫార్ములా ఈ రేస్ కారు రేసింగ్ కేసులో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌కు అవినీతి నిరోధక శాఖ (ఎసిబి) అధికారులు నోటీసులు జారీ చేశారు. ఈ నెల 6వ తేదీ ఉదయం పది గంటలకు విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో ఎసిబి అధికారులు పేర్కొన్నారు. ఫార్ములా ఈ రేస్ కారు రేసింగ్ కేసులో ఎసిబి ఇప్పటికే కెటిఆర్‌ను ఎ1 నిందితుడిగా చేరుస్తూ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. అయితే ఇదే కేసులో మాజీ మంత్రి కెటిఆర్‌కు ఇడి అధికారులు కూడా నోటీసులు జారీ చేశారు. ఈ నెల 7వ తేదీన విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే 7వ తేదీన ఇడి అధికారుల ఎదుట హాజరు కావాల్సి ఉన్న సమయంలో ఎసిబి అధికారులు ఒకరోజు ముందు నోటీసులు జారీ చేసి విచారణకు పిలవడం చర్చనీయాంశమైంది.

**ఎసిబి దర్యాప్తు ముమ్మరం**

ఫార్ములా ఈ రేస్ కేసులో దర్యాప్తును ఎసిబి ముమ్మరం చేసింది. తెలంగాణ మున్సిపల్ శాఖ, ఫార్ములా ఈ ఆపరేషన్స్ లిమిటెడ్ (ఎఫ్ఈవో)ల మధ్య జరిగిన ఒప్పందం, అందులో చోటుచేసుకున్న ఉల్లంఘనలపై అధ్యయనం చేస్తోంది. ఈ క్రమంలోనే కేసు ఫిర్యాదుదారు ఎంఏయూడీ(పురపాలక శాఖ) ముఖ్య కార్యదర్శి దానకిశోర్ నుంచి పలు విడతలుగా ఎసిబి సమాచారం సేకరించింది. ఇటీవల దానకిశోర్ నుంచి సుమారు ఏడు గంటల పాటు విచారించిన ఎసిబి పలు వివరాలను తీసుకుంది. వాటి



ఆధారంగా దర్యాప్తును ముందుకు తీసుకెళ్లే పనిలో ఉంది. ఈ క్రమంలో కెటిఆర్‌కు నోటీసులు జారీ చేసింది.ప్రాథమిక దర్యాప్తు క్రమంలో ఎంఏయూడీ నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా ఒప్పందంలో చోటు చేసుకున్న పలు కీలక ఉల్లంఘనలను ఎసిబి ఇప్పటికే గుర్తించినట్లు తెలుస్తోంది. వీటి కేంద్రంగా నిందితులను విచారించే అవకాశం కనిపిస్తోంది. విశ్వసనీయ సమాచారం ప్రకారంహైదరాబాద్‌లో ఫార్ములా ఈ రేస్‌ను నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వానికి,లండన్ ఎఫ్ఈవోల మధ్య 2022 జనవరిలోనే ఒప్పందం కుదిరిందని, సంబంధిత దస్త్రం ఎంఏయూడీలో ఇప్పుడు అందుబాటులో లేదని గుర్తించినట్లు సమాచారం. అదే ఏడాది జులై 11న జారీ చేసిన జీవోలో మాత్రం లెటర్ ఆఫ్ ఇంటెంట్ గురించి ప్రస్తావన ఉన్నట్లు వెల్లడైంది. రేసు నిర్వహణకు సంబంధించి అధికారిక ఒప్పందంపై సంతకం చేయడానికి ముందే ఆ జీవో ఆధారంగా మున్సిపల్ శాఖ అప్పటి మంత్రి కెటిఆర్ అధ్యక్షతన నాటి ప్రభుత్వం మేనేజింగ్ కమిటీని ఏర్పాటు చేసినట్లు తేలింది. 2022 అక్టోబర్ 25న హైదరాబాద్‌లో 9,10,11,12 సీజన్‌లలో ఫార్ములా ఈ రేస్‌లను నిర్వహించేందుకు ఎంఏయూడీ, ఎఫ్ఈవో, ఏస్ నెక్ట్‌జెన్ ప్రైవేట్ లిమిటెడ్‌ల మధ్య త్రైపాక్షిక (మొదటి) ఒప్పందం కుదిరింది. దీనిని కుదుర్చుకునేటప్పుడు, సీజన్9 కోసం నిధులను ఖర్చు చేయడానికి అర్వింద్‌కుమార్ ప్రభుత్వంలోని కాంపిటెంట్ అథారిటీ నుంచి ఆమోదం తీసుకోలేదని, ప్రభుత్వం ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయలేదని గుర్తించినట్లు సమాచారం.

ఫార్ములా ఈ రేస్ వ్యవహారంలో వరుసగా కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్న సంగతి విదితమే. ఎసిబి కేసు ఆధారంగా విదేశీ సంస్థకు నిధులు బదిలీ చేయడంలో అధికార దుర్వినియోగం జరిగిందనే కోణంలో ఇడి కూడా రంగంలోకి దిగింది. ఎసిబి ఎఫ్ఐఆర్ ఆధారంగా ఎన్‌ఫోర్స్ మెంట్ కేసు ఇన్ఫర్మేషన్ రిపోర్టు నమోదు చేసి దర్యాప్తును ప్రారంభించింది. మాజీ మంత్రి కెటిఆర్‌ను ప్రధాన నిందితుడిగా పేర్కొంది. ఇందులో భాగంగానే విచారణ కోసం ఇడి కూడా నోటీసులను జారీ చేసింది. ఫార్ములా ఈ రేస్ కేసులో నిధుల మళ్లింపుపై విచారణ జరుపుతున్న ఇడి జనవరి 7వ తేదీన విచారణకు హాజరు కావాలని కెటిఆర్‌కు నోటీసులు ఇచ్చింది. అంతేకాకుండా ఈ కేసులో ఎ2గా ఉన్న సీనియర్ ఐఎఎస్ అధికారి అర్వింద్‌కుమార్, హెచ్ఎండిఎ మాజీ చీఫ్ ఇంజనీర్ బిఎల్ఎన్‌రెడ్డి(ఎ3)లకు కూడా నోటీసులు జారీ అయ్యాయి. బిఎల్ఎన్ రెడ్డి జనవరి 2వ తేదీన హాజరు కావాల్సి ఉన్నప్పటికీ గైర్హాజరయ్యారు.

# హనుమకొండ కలెక్టరేట్ లో సావిత్రిబాయి పూలే జయంతి

**- నివాళులు అర్పించిన కలెక్టర్ ప్రావిణ్య**

**- ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే నాయిని**



హనుమకొండ: దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతిని శుక్రవారం హనుమకొండ కలెక్టరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, తదితరులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించిన నేపథ్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన మహిళా ఉపాధ్యాయులను శాలువాలు, జ్ఞాపికలతో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కలెక్టర్ తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కుడా ఛైర్మన్ ఇనగల వెంకట్రాంరెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, డీఈవో వాసంతి, మహిళా ఉపాధ్యాయులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సబ్ స్టేషన్ శంఖుస్థాపన, సమావేశ స్థల పరిశీలన

**- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**





వరంగల్/జనవరి 3,(జర్నలిస్ట్ వార్త): వరంగల్ జిల్లా గీసుకొండ మండలం మొగిలిచేర్ల గ్రామంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సబ్ స్టేషన్ శంఖు స్థాపన స్థలం, మీటింగ్ ఏర్పాట్ల పనులను పరిశీలించారు. ఈ సందర్శనలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాల్లో జనవరి 5 ఆదివారం డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, జిల్లా మంత్రులు మొగిలిచెర్ల గ్రామంలో సబ్ స్టేషన్ శంఖు స్థాపన కార్యక్రమానికి హాజరుకానున్నారు. ఈ సందర్భంగా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని గీసుకొండ తహశీల్దార్ రియాజుద్దిన్, ఎన్పీడీసీఎల్ ఎస్సీ మధుసూదన్ లను ఆదేశించారు. ఈ ఏర్పాట్లపై ఆయా శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ లో మాట్లాడి, ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు కలెక్టర్ భాద్యతలు కేటాయించారు. ఈ సందర్శనలో ఎన్పీడీఎస్ ఎస్సి మధుసూదన్, డిఈలు, ఏఈలు, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

## ఆంగ్లభాషపై ప్రావిణ్యాన్ని పెంపొందించుకోవాలి



రాయపర్తి/జనవరి 3(జర్నలిస్ట్ వార్త) ఆంగ్ల భాషపై విద్యార్థులు ప్రావీణ్యాన్ని పెంపొందించుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గారే కృష్ణమూర్తి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎల్టా ఆధ్వర్యంలో ఆంగ్ల భాష పై మండల స్థాయి లో విద్యార్థులకు వ్యాసరచన ఉపన్యాస పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంగ్లం పట్ల విద్యార్థులందరూ అవగాహన కలిగి ఉండాలని ఆంగ్ల భాష యూనివర్సల్ లాంగ్వేజ్ గా పరిగణించబడుతున్నందున దాని ప్రాముఖ్యతను తెలుపుతూ అందరు విద్యార్థులందరూ కూడా ఆంగ్ల భాష పట్ల మక్కువ పెంచుకోవాలని అన్నారు. పై చదువులు పోయేటువంటి విద్యార్థులందరికీ మీ అంశాలు ఆంగ్ల భాషలోనే ప్రచురితమవుతున్న సందర్భంలో భయం లేకుండా విద్యార్థులు ఆంగ్లం నేర్చుకోవాలని అందుకు ప్రాక్టీస్ చేయుటకు గాను ప్రతి పాఠశాల యందు వారంలో ఒకరోజు ఆంగ్ల భాషను మాత్రమే ఉపాధ్యాయులు,విద్యార్థులు మాట్లాడే విధంగా చొరవ చూపాలని వారు కోరారు.అనంతరం పోటీలలో గెలుపొందిన ఎండి జుబేర్, రెండవ స్థానంలో కే వర్షిని,ఉపన్యాస పోటీలో ప్రథమ స్థానంలోఎన్నికైన విద్యార్థి షకీలా, రెండవ స్థానంలో బి శైలజ విద్యార్థులు జిల్లా స్థాయిలో నిర్వహించేటువంటి
ఎల్టా పోటీలలో పాల్గొననునట్లు తెలిపారు.గెలుపొందిన విద్యార్ధులకు ప్రశంస పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ రమేష్,రోజారాణి,జి సున్నిత,ఎస్ గోవర్ధన్,జి భోజ్య,వి శిరీష,కే దయాకర్, ఎంఏ అన్వర్, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా కలెక్టర్ ను కలిసిన

### తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు



హనుమకొండ/జనవరి 3,(జర్నలిస్ట్ వార్త): తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. హనుమకొండ జిల్లా అధ్యక్షులు మరుపట్ల మల్లయ్య అధ్యక్షతన రాష్ట్ర అధ్యక్షులు కొండమళ్ళ రవి, రాష్ట్ర ఉపాద్యక్షులు నర్సింహా నాయక్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు కలిసి కలెక్టర్ కు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ పూల మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే సేవలు మరువలేనివి

## గురుకుల కళశాల ప్రిన్సిపాల్ జి.సంగీత







బోథ్/ జనవరి03(జర్నలిస్ట్ వార్త):

సావిత్రిబాయి పూలే సేవలు మరువలేనివని గురుకుల కళశాల ప్రిన్సిపాల్ జి.సంగీత అన్నారు. శుక్రవారం బోథ్ మండలం లోని సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల బాలికల సావిత్రిబాయి పూలే ఫొటోకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జి సంగీత మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం జనవరి మూడవ తేదీని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం హర్షనీయమన్నారు. ఆమె సేవలకు గుర్తింపునిస్తూ మహిళ లోకాన్ని గౌరవించే విధంగా నిర్ణయం తీసుకున్న ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఆమె సేవలు ఎనలేనివాని ఆమె చొరవతోనే మహిళలందరికీ విద్య అందిందని తెలియజేశారు. బడుగు బలహీన వర్గాల కోసం తాను ఎంతో కృషి చేసి విద్యను అందించిన గొప్ప సంఘసంస్కర్త అని విద్యార్థుల కు తెలిపారు. అనంతరం పాఠశాల35 మంది మహిళఉపాధ్యాయురాళ్లకు ఉపాద్యాయులు మేల్ స్టాఫ్ శాలువతో సత్కరించాడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్.వి పి.లతా జె.వి.పి.మాధవి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మామిడిలో ఎగుమతి కొరకు అవలంబించవలసిన

# యాజమాన్య పద్ధతులపై శిక్షణ





వరంగల్/జనవరి 3,(జర్నలిస్ట్ వార్త):

జిల్లాలోని వర్ధన్నపేట మండలం దమ్మన్నపేట రైతు వేదికలో శుక్రవారం హార్టికల్చర్ ఆధ్వర్యంలో మామిడి రైతుల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పాల్గొని మామిడి ఎగుమతులకు అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మామిడి ఎగుమతులకు కావలసిన అవగాహన అంశాలను పవర్ ప్రెజెంటేషన్ ద్వారా డాక్టర్ జ్యోతి సైంటిస్, మామిడి రైతులకు, వ్యాపారస్తులకు, వివరించారు. దమ్మన్నపేట, వర్ధన్నపేట మండలం రైతు వేదికలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో సమగ్ర ఉద్యాన పంటల అభివృద్ధి మిషన్ లో భాగంగా మామిడిలో నాణ్యత ప్రమాణాలు పెంచడానికి, పూత, పిందె సమయంలో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతుల పైన రైతు సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ముందస్తు చర్యల నిమిత్తం ఈ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కూరగాయలు పండిచుటకు చిన్న, సన్నకారు రైతులకు డ్రిప్ ఇరిగేషన్ కు దరఖాస్తు చేసుకుంటే యూనిట్ సరఫరా చేయుటకు చిన్న, సన్నకారు రైతుకు 90 శాతం, పెద్ద రైతులకు 80 శాతం, ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం జీఎస్టీ లేకుండా సబ్సిడీ వర్తిస్తుందన్నారు. ఉత్సాహవంతులైన రైతులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు. మిరప, పత్తి, మామిడి పంటలలో రైతులకు మార్కెటింగ్ సమయంలో జరిగే అసౌకర్యాల గురించి, ఎగుమతి చేసుకోవడానికి పాటించవలసిన నాణ్యత ప్రమాణాలు ఏ విధంగా పెంపొందించాలో ఇలాంటి అవగాహన సదస్సులు వివిధ పంటల్లో ఉద్యాన శాఖ, వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖల సమన్వయంతో రైతులకు అవగాహన కల్పించాలని, వరంగల్ ప్రాంతా రైతులకు మార్కెట్లో మంచి ధర వచ్చే విధంగా మెలుకులు నేర్పించాలని మామిడి మార్కెటింగ్ సంబంధించిన అంశాలను పరిశీలించి, తగు చర్యలు తీసుకుంటామని రైతులకు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం రాయపర్తి, పర్వతగిరి, వర్ధన్నపేట మండలాల్లో గల మామిడి సాగు చేసే సుమారు 2 వందల మంది రైతులతో మామిడి పంటపైన ఎన్ఐపిహెచ్ఎం శాస్త్రవేత్త డాక్టర్ జ్యోతి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చీడపీడల గురించి రైతులకు వచ్చినటువంటి సందేహాలను నివృత్తి చేశారు. హైదరాబాద్ నుండి వచ్చిన శాస్త్రవేత్త డి. స్వామి వరంగల్ ప్రాంతం నుంచి నుండి విదేశాలకు మామిడి ఎగుమతి చేయడానికి ఆచరించవలసిన పద్ధతులను, దానికి సంబంధించిన పథకాల గురించి రైతులకు వివరించారు. చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రసిడెంట్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ మామిడి కోత సమయంలో ఇలాంటి మీటింగ్ పెట్టి, రైతులు పడుతున్నటువంటి ఇబ్బందులపై చర్చించి తమ వంతుగా ఎలాంటి నిర్ణయం తీసుకోవాలో తెలియజేయడం మంచి ఆలోచన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి వరంగల్ రాకేష్ మాట్లాడుతూ ప్రస్తుతం పూత, పింద దశలో అవలంబించవలసిన సస్యరక్షణ చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి విజయకుమార్ ఉద్యాన అధికారులు తిరుపతి తరుణ్, మామిడి సాంబయ్య, అమర్, హార్టికల్చర్ అధికారులు డాక్టర్ రాకేష్, తిరుపతి తరుణ్ నాయక్, అగ్రికల్చర్ ఏ. ఇ విజయ్ కుమార్, డిపి స్వామి సీనియర్ బిజినెస్ ఆర్గనైజర్, ఏఎంసీ సెక్రెటరీ నిర్మల, ఫ్రూట్ సెక్షన్ సెక్రటరీ వెల్ది సాంబయ్య, గ్రామస్తులు, రైతులు, వ్యాపారవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

## చిల్లాపురం ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలు



నల్లగొండ /జనవరి03 ( జర్నలిస్ట్ వార్త): మిర్యాలగూడ మండలం చిల్లాపురం ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం సావిత్రిబాయి పూలే జన్మదినం సందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు,అమ్మ ఆదర్శం కమిటీ చైర్మన్, ఉపాధ్యాయ బృందం ఘనంగా సత్కరించారు.ప్ర ధానోపాధ్యాయులు కందుల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఒక గొప్ప సంఘసంస్కర్తని ఆమె మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలని ,వారు సమాజంలో మహిళలకు గుర్తింపు తీసుకు వచ్చిన మహనీయులన్నారు. సమాజంలో పాతుకుపోయిన మూఢ నమ్మకాలు, బాల్య వివాహాలు, సతీసహగమనం వంటి దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడారని తెలిపారు.

సావిత్రి భాయి జన్మదినాన్ని ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయిల దినంగా గుర్తించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు శ్రీనివాసరాజు,అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మౌనిక గారు , ఉపాధ్యాయులు అంబటి శ్రీనివాస్, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు సైధమ్మగారు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సమగ్రాభివృద్ధిలో పాత్రికేయుల సహకారం అవసరం

**- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**



వరంగల్/జనవరి 3,(జర్నలిస్ట్ వార్త): వరంగల్ జిల్లా సమగ్రాభివృద్ధిలో పాత్రికేయుల సహకారం అవసరమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన పాత్రికేయులకు కలెక్టర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కలెక్టర్ పాత్రికేయులతో (ముఖాముఖి) మాట్లాడుతూ ప్రభుత్వ మార్గ నిర్దేశకాల ప్రకారం జిల్లా ఇంచార్జి మంత్రి, జిల్లా మంత్రులు, ప్రజాప్రతినిధుల విజన్ మేరకు జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి జిల్లా యంత్రాంగం పటిష్ట ప్రణాళికతో, కట్టుదిట్టమైన లక్ష్యాలతో ముందుకు సాగుతున్నదని వివరించారు. వారు చేస్తున్న కార్యక్రమాలకు ప్రజలు, పాత్రికేయులు సహకరించాలని కోరారు. పాత్రికేయులు ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ నిరంతరం ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తున్నారని కొనియాడారు. జిల్లాలో ప్రజలు ఎలాంటి సమస్యలకు గురైన పాత్రికేయులు తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రతి సమస్యపై వారు నిత్యం అందుబాటులో ఉంటు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి ఎండి. ఆయుబ్ అలీ, అదనపు పీఆర్ ఓ ప్రేమలత, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ఆకస్మికంగా తనిఖీ చేసిన వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి



వరంగల్/జనవరి 3,(జర్నలిస్ట్ వార్త): నర్సంపేట మండలం మద్దూర్ గ్రామంలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేను శుక్రవారం వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా రూపొందించిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే పక్కాగా చేపట్టాలన్నారు. కొనసాగుతున్న కార్యచరణలో ఎలాంటి లోటు పాట్లు జరగకుండా బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశానుసారం ప్రారంభించిన సర్వే కార్యక్రమాన్నినిర్దేశించిన గడువులోపు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.

## పురుగుమందు తాగి మహిళా ఆత్మహత్య
### -కుటుంబ కలహాలే కారణం



బోథ్/జనవరి03(జర్నలిస్ట్ వార్త): పురుగు మందు తాగి మహిళా ఆత్మహత్యకు పాల్పడిన ఘటన బోథ్ మండలంలో చోటు చేసుకుంది బోథ్ ఎస్ఐ ప్రవీణ్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గుట్ట పక్క తండా గ్రామానికి చెందిన చావాన్ సెవంతా బాయి (51)కి భర్త, ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉన్నారు. వీరి కుమారులకు కూతురుకు వివాహాలు అయ్యాయి ఇంట్లో చావాన్ సేవంతా భాయ్ కి చిన్న కోడలికి చిన్నపాటి గొడవ జరగడంతో దీనికి తీవ్ర మనస్తాపం చెందింది శుక్రవారం చవాన్ సెవంతా భాయి ఉదయం ఏడు గంటల ప్రాంతంలో భాహిర్భూమికి అని వెళ్ళింది చాలాసేపు ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు హుటా హుటిన ప్రైవేట్ వాహనంలో బోథ్ గవర్నమెంట్ ఆసుపత్రి కి తీసుకురాగా అక్కడి డాక్టర్లు పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించారు. భర్త ఇచ్చిన పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## విజ్ఞాన్ పాఠశాలలో సావిత్రిబాయి జయంతి





బోథ్/ జనవరి03(జర్నలిస్ట్ వార్త): విజ్ఞాన్ పాఠశాలలో సావిత్రిబాయి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పూలే సావిత్రిబాయి జయంతి సందర్భంగా విజ్ఞాన్ పాఠశాల డైరెక్టర్ కల్పనాని విద్యార్థులు సన్మానించారు. పాఠశాలలో విద్యార్థుల ఆట పాటలు నాటికలతో వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ బి పి ఆర్ విజ్ఞాన్ పాఠశాల ప్రిన్సిపల్ శైలజ రెడ్డి సహచర ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టదయానంద్ జన్మదిన వేడుకలు
### -జర్నలిస్టులకు స్వీట్లు పంపిణీ చేసిన ఏనుగు సత్యంబాబు





కల్లూరు/ జనవరి03(జర్నలిస్ట్ వార్త): కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ జన్మదిన వేడుకలు కల్లూరు పట్టణంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.

మట్టా జన్మదినం పురస్కరించుకొని కల్లూరు మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ లక్కినేని కృష్ణ నివాస గృహంలో కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు ఏనుగు సత్యంబాబు ఆధ్వర్యంలో కల్లూరు మండల జర్నలిస్టులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి,కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ లక్కినేని కృష్ణ, పాప బత్తిని నగేష్,ఆళ్ళకుంట నరసింహారావు, తాళ్లూరి రమేష్, బైర్ల కాంతారావు,నోటి కృష్ణారెడ్డి,భూక్య శివకుమార్, యాసా శ్రీకాంత్, మట్టా రామకృష్ణ పెద్దబోయిన శ్రీనివాసరావు, తోట సుబ్బారావు,రాజబోయిన శీను, కంభంపాటి పుల్లాచారి, మాజీ ఎంపీటీసీ దామల రాజు, తురాబలి, ఉస్మాన్, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హత ఉన్న సంఘాలకు బ్యాంకు రుణాలు మంజూరు
### -టీజీబీ మేనేజర్ నాగ ఫణీంద్ర.



బోథ్/జనవరి03(జర్నలిస్ట్ వార్త): బ్యాంకు రుణాలు కోసం అర్హత ఉన్న స్వయం సహాయక సంఘాలకు రుణాలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని టి జి బి బోథ్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ బ్యాంక్ నాగ ఫణింద్ర అన్నారు. శుక్రవారం బోథ్ మండల కేంద్రంలోని టీజీబీ బ్యాంకులో ఐకెపి ఎపిఎం సిసిలు వివోఏలతో బ్యాంకు మిత్రులతో సిబిఆర్మ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బ్యాంకు నుంచి రుణాలు పొందుతున్న సంఘాలు తిరిగి పొదుపులు అప్పులు బ్యాంకు చెల్లించే విధంగా స్వయం సహాయక సంఘాలకు సమావేశాలు ఏర్పాటు చేసి సీసీలు వివోఏలు అవగాహన కల్పించాలని అన్నారు. అప్పుడే అప్పుడే వారు తీసుకున్న అప్పులు సక్రమంగా చెల్లిస్తారని అన్నారు. బ్యాంకు నుంచి తీసుకుంటున్న అప్పుతో వారికి నైపుణ్యం ఉన్న వ్యాపారంలో పెట్టుబడి పెట్టి ఆర్థికంగా మహిళా సంఘాలు బలోపేతం చేసినప్పుడే మహిళలకు నిజమైన సహకరత సాధించిన వారవుతారని అన్నారు. బ్యాంకు నుంచి అప్పు తీసుకొని కొన్ని సంఘాలు ఒకటి రెండు నెలల నుంచి కట్టని సంఘాలను వెంటనే కట్టించాలని మొండి బకాయిలు ఉన్న సంఘాలను అప్పు వసులా ఏవిధంగా చూడాలని కోరారు. పీఎం ఎఫ్ఎంఈ కోసం అర్హత ఉన్న మహిళలని ఎంపిక చేస్తే మేము సిద్ధంగా ఉన్నామని. పీఎంఎఫ్ మీ కింద ఎంపిక చేసి ఒకటికి నాలుగు సార్లు ఆలోచించి మహిళలను ఎంపిక చేయాలని కోరారు. తీసుకుంటున్న అప్పుతో కచ్చితంగా యూనిటీ పెట్టుకోవాలని అప్పుడే వారు ఆర్థికంగా అభివృద్ధితో పాటు బ్యాంకు నుంచి తీసుకున్న అప్పులు సక్రమంగా కడతారని అన్నారు. ప్రతి సంఘానికి పంచ సూత్రాలు నేర్పించాలని పుస్తక నిర్వహణ బ్యాంకు లావాదేవీలు ఏటీఎం నిర్వహణ పీఎం జె జె బి వై పి ఎం ఎస్ బి వై ఇన్సూరెన్స్ పథకాలపై ప్రతి మహిళలకు అవగాహన కల్పించే విధంగా సీసీలు వివోఏలు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో బ్యాంక్ క్షేత్రాధికారి ప్రతాప్ ఏపీఎం మాధవ్ సీసీలు ఎం గంగాధర్ సంజీవ్ లక్ష్మయ్య బి గంగాధర్ సుభద్ర విజయలక్ష్మి వివోఏలు సాయిలు రాజు మనోహర్ అదేల్లు శ్రీనివాస్ స్వప్న సంగీత లక్ష్మి కాశీరాం మధుసూదన్ బి లక్ష్మి బ్యాంక్ మిత్ర నీరజ తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న ను ఆదర్శంగా తీసుకోవాలి
### - ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి





రాయపర్తి/జనవరి 3(జర్నలిస్ట్ వార్త): సర్దార్ సర్వాయి పాపన్న ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బి ఆర్ ఎస్ నేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శుక్రవారం మండలంలోని మైలారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు.బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాటం చేసిన యోధుడు,గొప్ప దీరుడు సర్వాయి పాపన్న అని అన్నారు.ఆయన పోరాట స్ఫూర్తి నీ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.బహుజనులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చునని నిరూపించిన గొప్ప సామాజిక విప్లవకారుడు సర్దార్ సర్వాయి పాపన్న అని అన్నారు. ఒక సాధారణ కులంలో జన్మించి ఆనాటి సామాజిక వ్యవస్థలోనున్న ఆధిపత్య కులాల అధికారాన్ని, బానిసత్వాన్ని ధిక్కరించి దళిత బహుజనులను రాజ్యాధికారం వైపు నడిపిన తొలి బహుజన రాజు అని అన్నారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మండల అధ్యక్షుడు రంగు కుమార్ గౌడ్, గౌడ సంఘం నాయకులు రాంబాబు,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,బి ఆర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, లేతకుల రంగా రెడ్డి, బిల్లా వెంకట్ రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, లేతకుల సుధాకర్ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, కోలా సంపత్, బైరు యాకన్న,మైలారం గౌడ సంఘం%శీ% అధ్యక్షులు కోలా కొమురయ్య,ఉపాధ్యక్షుడు జలగం శ్రీను,కార్యదర్శి కోలా అనిల్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు





కల్లూరు /జనవరి 3(జర్నలిస్ట్ వార్త):

కల్లూరు పట్టణ కేంద్రంలో ప్రభుత్వ పాఠశాల లో సావిత్రిబాయి పూలే జన్మదిన సందర్భంగ మహిళ ఉపాధ్యాయ దినోత్సవం గా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంతో వేడుకలను అత్యంత ఘనంగా శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి,మండల విద్యాశాఖ అధికారి నివేదిత లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జన్మదినం పురస్కరించుకొని మహిళా దినోత్సవం ఏర్పాటు చేయటం అభినందనీయమని, ఈ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.మహిళా ఉపాధ్యాయులుగా మేము సంతోషంగా ఉన్నామని రెట్టింపు ఉత్సాహంతో పనిచేయటానికి సంసిద్ధ కలిగి ఉన్నామని అన్నారు. అత్యంత శ్రద్ధతో పాఠాలు విని అంచలంచలుగా మీ భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు అమ్మానాన్నలతో పాటు మీ గురువుల సహకారం ఎప్పుడూ ఉంటాయని అన్నారు. చేసే పని చిత్తశుద్ధితో చేయాలని సావిత్రిబాయి పూలే ఒక సంఘసంస్కర్తగా ఆదర్శప్రాయంగా నిలిచారని కొనియాడారు. మహారాష్ట్రలో జన్మించిన ఆమె దేశమంతా స్ఫూర్తిదాయకంగా నిలిచారని అన్నారు. బాల్య వివాహం చేసుకొని తన భర్తను గురువుగా తీసుకొని అక్షరాభ్యాసం చేసుకుని ఆ రోజుల్లోనే ఉపాధ్యాయ శిక్షణ తీసుకున్న ఏకైక మహిళ సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. 52 బాలిక పాఠశాలలు స్థాపించి ఒక సాంఘిక సంస్కర్తగా గొప్ప వ్యక్తిత్వం అన్నారు. పేద బాలికలు,వెనుకబడిన వర్గాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి వారి కోసం కష్టపడి దేశంలోనే ఆదర్శవంతంగా నిలిచారని ఆమెను ఆదర్శంగా తీసుకొని ఈనాడు ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవ ప్రకటించడం సంతోషమన్నారు. అనంతరం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ జన్మదినమును పురస్కరించుకొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు పాఠశాలలో ఉన్న పేద పిల్లలకు రగ్గులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సాంబశివుడు, ఎంపీడీవో చంద్రశేఖర్, కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ లక్కినేని కృష్ణ, ఏనుగు సత్యంబాబు, భాగం ప్రభాకర్,తక్కెళ్లపాటి దుర్గాప్రసాద్, మాజీ సర్పంచ్ మోహన్ నాయక్,గుగులోత్ ప్రసాద్,పాప బత్తిన నగేష్,మట్టా రామకృష్ణ,భూక్య శివకుమార్, కృష్ణారెడ్డి, కాంతారావు, తోట సుబ్బారావు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళా లోకానికే సావిత్రీబాయి ఫూలే ఆదర్శం
### - వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా





వరంగల్/జనవరి 3,(జర్నలిస్ట్ వార్త): మహిళా లోకానికే సావిత్రీబాయి పూలే ఆదర్శమని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా కొనియాడారు. సావిత్రిబాయి పూలే జయంతి, జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యా, సామాజిక సంస్కర్త, ఆధునిక భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే 193వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మి, ఇతర జిల్లా అధికారులు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులుఅర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి కోసం కృషి చేయాలని, అప్పుడే ఆమె ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. సావిత్రిబాయి సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం జయంతిని పురస్కరించుకుని ప్రతియేటా జనవరి 3వ, తేదీన మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలోనూ తన భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో సావిత్రిబాయి చదువు నేర్చుకుని ఉపాధ్యాయురాలు అయ్యారని గుర్తు చేశారు. అనంతరం జిల్లాలోని ఉత్తమ ఉపాధ్యాయురాళ్లను కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, జిల్లా బిసి, ఎస్సి, గిరిజన సంక్షేమ అధికారులు పుష్పలత, భాగ్యలక్ష్మి, సౌజన్య, సంబంధిత శాఖల జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ ధాన్యం సేకరణ ప్రారంభించిన అడిషనల్ కలెక్టర్ జి.సంధ్యారాణి



వరంగల్/జనవరి 3,(జర్నలిస్ట్ వార్త): వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ జి. సంధ్యారాణి శుక్రవారం నర్సంపేట మండలం ఎస్డబ్ల్యూసి చలపర్తి గోదాంలో ఖరీఫ్ 24 - 25 సీఎంఆర్ ధాన్యం సేకరణ ప్రారంభించారు. ఈ ఖరీఫ్ 24- 25 సీజన్లో వరంగల్ జిల్లాలో 1,07,000 మెట్రిక్ టన్నులు సన్న రకం, 6800, దొడ్డు రకం ఇప్పటి వరకు రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి, రైస్ మిల్లులకు పంపించడం జరిగిందని తెలిపారు. వడ్లను మిల్లర్లు మిల్లింగ్ చేసి ప్రభుత్వానికి బియ్యం అందజేస్తారు. అందులో భాగంగా ఎస్డబ్ల్యూసి చలపర్తి గోదాంలో ఖరీఫ్ 2024-2025 సీజన్ కు సంబంధించి సీఎంఆర్ ధాన్యం సేకరణ మొదలు పెట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎం సంధ్యారాణి, డిసిఎస్ఓ కిష్టయ్య, మేనేజర్ క్వా సి, డిసిఎస్ లు , ఎస్డబ్ల్యూసి మేనేజర్ స్వప్న, మిల్లర్ ప్రెసిడెంట్ తోట సంపత్, ఇతరత్రా మిల్లర్లు పాల్గొన్నారు.

## జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు

**- గోడపత్రులను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ సత్య శారదా**



వరంగల్/జనవరి 3,(జర్నలిస్ట్ వార్త): జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకుని జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన గోడపత్రులు, కరపత్రాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా శుక్రవారం కలెక్టర్ చాంబర్ లో ఆవిష్కరించారు. రోడ్డు ప్రమాదాలను నిలువరించేందుకు వీలుగా ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా చర్యలు పాటించేలా ప్రజల్లో అవగాహన పెంపొందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో కరపత్రాలు, ఫ్లెక్సీల ద్వారా విస్తృత ప్రచారం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మీ, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టా దయానంద్ జన్మదిన వేడుకలు

**-భారీగా రక్తదానం చేసిన యువకులు**





తల్లాడ/జనవరి03/(జర్నలిస్ట్ వార్త): తల్లాడ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల రాము ఆధ్వర్యంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ జన్మదిన వేడుకలను శుక్రవారం తల్లాడలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జన్మదిన వేడుకల కేకును ఆయనతోపాటు తల్లాడ మండల అధ్యక్షులు కాపా సుధాకర్, తుమ్మలపల్లి రమేష్, కొమ్మినేని వెంకటేశ్వరరావు కె.వి, దగ్గుల రఘుపతి రెడ్డి, దుండేటి వీరారెడ్డి, వేమి రెడ్డి కృష్ణారెడ్డి, జక్కంపూడి కిషోర్ హాజరై కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భారీగా హాజరైన యువకులు రక్తదానాన్ని చేశారు. అనంతరం రాయల రాము మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గాన్ని ఏడాదిలోనే అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో మిగతా గ్యారంటీలను కూడా అమలు చేసి అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడం ఖాయమని ఆయన జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దీవెల కృష్ణయ్య, మారెళ్ళ మల్లికార్జునరావు, సామినేని రామ అప్పారావు, గోవిందు శ్రీనివాసరావు, తాళ్ల జోసెఫ్, కటికి కిరణ్ కుమార్, మూకర ప్రసాదు, తాళ్ల వెంకటేశ్వర్లు, వెంకటాచారి, తడికి మల్ల వెంకటేశ్వర్లు, పొన్నం కృష్ణయ్య, అయినాల నరసింహారావు, కోసూరు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మాత ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే



తల్లాడ/జనవరి03(జర్నలిస్ట్ వార్త): తల్లాడ మండల కేంద్రంలోని జిల్లా ఉన్నత పాఠశాలలో పూలే సావిత్రిబాయి జయంతి సందర్భంగా పూలమాలలు వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా హెచ్ఎం నాగేశ్వరావు , మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం జనవరి మూడవ తేదీని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం హర్షనీయమని ఆమె సేవలకు గుర్తింపునిస్తూ మహిళ లోకాన్ని గౌరవించే విధంగా నిర్ణయం తీసుకున్న ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఆమె సేవలు ఎనలేనివాని ఆమె చొరవతోనే మహిళలందరికీ విద్య అందిందని తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు పి నాగేశ్వరరావు, బి అరుణ, ఎం రమ, ఆర్ రమాదేవి ,కమలాకర్ రెడ్డి ,డి చిరంజీవి ,ఉంగరాల వెంకటేశ్వర్లు, ఐ కృష్ణారావు, ఇందుప్రియ ఎన్ రసరావు ,పాపారావు, మహేష్ ఎస్కే లాలు, కే కుమారి, పారా లీగల్ వాలంటరీ గొల్లమండల పద్మ ఉమెన్ రైట్స్ తల్లాడ మండల అధ్యక్షురాలు గంజాయి కుమారి, పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ ఆంజనేయులు ఖమ్మంకు బదిలీ



తల్లాడ/జనవరి03(జర్నలిస్ట్ వార్త): తల్లాడ హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహించిన ఆంజనేయులు ఖమ్మంకు బదిలీ అయ్యారు. సుదీర్ఘ కాలం పాటు విధులు నిర్వహించిన్న ఆయన సాధారణ బదిలీలో భాగంగా ఖమ్మంకు వెళ్లారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయనను తల్లాడ పోలీస్ స్టేషన్లో ఎస్సై కొండలరావు, పోలీస్ సిబ్బంది శాలువాలు, పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ఆయనకు శిల్డ్ ను బహుకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వెంకటేశ్వరరావు, బాలాజీ, కృష్ణ, శేశి కుమార్, రంజిత్, లక్ష్మణ్,మురళి,తదితరులు పాల్గొన్నారు.

## జగదాంబా దేవి ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం - ఆడే గజేందర్



బోథ్ /జనవరి03(జర్నలిస్ట్ వార్త):జగదాంబా దేవి ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం ఆడే గజేందర్ అన్నారు. శుక్రవారం సోనాల మండలం లోని దేవులనాయక్ తాండలో ఏర్పాటు చేసిన జగదంబ దేవి జాతర సందర్భంగా ముఖ్య అతిదిగా హాజరై మాట్లాడుతూ జగదంబ దేవి జాతర తర తరాలుగా వస్తుంది అని, ఇంతగొప్ప జాతర ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులకు, గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదములు తెలుపారు.జగదంబ దేవి ఆలయం లో బాత్రూంలు వెంటనే నిర్మించేందుకు ప్రొజిడింగ్ ఇచ్చి పనులు మొదలు పెడతామన్నారు. ఫారెస్ట్ అధికారులతో మాట్లాడి బిల్డింగ్ నిర్మాణానికి క్లియరెన్స్ ఇప్పిస్తామని, అన్ని రకాల అభివృద్ధి పనులు చేపడతామణి తెలియజేసారు. అనంతరం కమిటీ సభ్యులు ఆడే గజేందర్ ని శాలువాతో సత్కారించారు.ఈ కార్యక్రమం లో యూత్ కంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు పోతారెడ్డి, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్ బత్తుల, మాజీ ఎంపీటీసీ కుర్మే మహేందర్,నిగిని ఉపసర్పంచ్ సాయన్న, సినియర్ నాయకులు, బలిరామ్, గాజుల పోతన్న, పాల శెంకర్, కుంట శెంకర్, ముండే శ్రీధర్, హరి సింగ్, తదితరులు పాల్గొన్నారు

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**- అందజేసిన పిఎసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా**



వర్ధన్నపేట/జనవరి 3,(జర్నలిస్ట్ వార్త): వర్ధన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన కొండేటి సోమమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం సమాచారం తెలుసుకున్న వర్ధన్నపేట పిఎసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా, పిఎస్ఎస్ సీఈవో వెంకటయ్య వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులు దూడయ్య, భాస్కర్, ప్రసాద్ లకు పిఎసిఎస్ చైర్మన్ రాజేష్ ఖన్నా 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో 10వ, వార్డు మున్సిపల్ కౌన్సిలర్ తుమ్మల రవీందర్, కొత్తూరు కరుణాకర్, చిర్ర సామేల్, కొండేటి కుమారస్వామి గాయల సుమన్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా మట్టాదయానంద్ పుట్టినరోజు వేడుకలు



తల్లాడ /జనవరి03(జర్నలిస్టు వార్త): తల్లాడ మండలం నూతనకల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షుడు కాపా సుధాకర్ శుక్రవారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా.దయానంద్ విజయ్ కుమార్ ,జన్మదిన వేడుకలు యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు అడపా అనిల్ చౌదరి ఆధ్వర్యంలో ఘనంగా నర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొని కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి డాక్టర్ మట్టా. దయానంద్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ ,దుండేటి వీరారెడ్డి, కొమ్మినేని వెంకటేశ్వరరావు, దీవెల కృష్ణయ్య, జక్కంపూడి కిషోర్, గోవింద్ శ్రీను, వారాల అజయ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి



బోథ్/జనవరి03(జర్నలిస్ట్ వార్త): సోనాల ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం సావిత్రిబాయి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పోతన్న మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం జనవరి మూడవ తేదీని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం హర్షనీయమని ఆమె సేవలకు గుర్తింపునిస్తూ మహిళ లోకాన్ని గౌరవించే విధంగా నిర్ణయం తీసుకున్న ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆమె సేవలు ఎనలేనివాని ఆమె చొరవతోనే మహిళలందరికీ విద్య అందిందని తెలియజేశారు. ఈ సందర్భంగా పిల్లలకు నోటు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేసి అనంతరం పాఠశాల మహిళ ఉపాధ్యాయురాళ్లకు శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూలే వెల్ఫేర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి బత్తుల రమేష్ , అంబేద్కర్ సంఘం అధ్యక్షులు భగత్ ప్రవీణ్, పూలే వెల్ఫేర్ సొసైటీ కార్యదర్శులు అమృత్ రావు పాటిల్ , బా శెట్టి రమేష్ , సొసైటీ సభ్యులు, భీమ్రావు పాటిల్ మొరుగు మహేష్, మొరుగు ప్రభాకర్, లక్ష్మణ్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## బాలికలు పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



బోథ్/జనవరి03(జర్నలిస్ట్ వార్త): సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని శుక్రవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,బాలికలు పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి జరుపుకొన్నారు.ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు దీకొండ సత్యనారాయణ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే సేవలు గురించి కొనియాడారు. ఆమె చొరవతో మహిళలందరికి విద్యను అందించడం జరిగిందని పేర్కొన్నారు.విద్యార్థులందరు కూడా ఆమెను ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానములో నిలవాలని కోరారు.అనంతరం పాఠశాల మహిళా ఉపాధ్యాయులకు శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రజిత, అనసూయ, సతీష్ కుమార్, సవిత, నవ్యశ్రీ పాఠశాల చైర్మన్ లలిత పాల్గొన్నారు.

## మొదలైన హైదరాబాద్ ఎగ్జిబిషన్

హైదరాబాద్ జనవరి 3,(జర్నలిస్ట్ వార్త): హైదరాబాద్ నాంపల్లిలో నుమాయిష్ సందడి మొదలైంది. ఏటా ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే 84వ అఖిల భారత వస్తు పారిశ్రామిక ప్రదర్శనశాలను రాష్ట్ర మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ తదితరులు శుక్రవారం సాయంత్రం ప్రారంభించారు. 1938లో నిజాం కాలంలో మొదలైన నుమాయిష్‌కు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ నలుమూలల నుంచి సందర్శకులు వస్తారు. సందర్శకుల సౌకర్యార్థం ఎగ్జిబిషన్ సొసైటీ గాంధీభవన్, అజంతా, గోషామహల్ గేట్‌లను అందుబాటులో ఉంచింది. సీసీ కెమెరాలు, భద్రతా బలగాలతో పాటు.. సందర్శకులు మైదానంలో తిరిగేందుకు ఏర్పాట్లు చేశారు. జమ్మూకశ్మీర్ డ్రై ఫ్రూట్స్, హ్యాండ్ క్రాఫ్ట్స్, ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, పశ్చిమబెంగాల్ నుంచి హస్తకళ వస్తువులు ప్రదర్శనలో ఉంటాయి.

## ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**- ఉపాధ్యాయులను సన్మానించిన వజ్రోత్సవ కమిటీ**



వర్ధన్నపేట/జనవరి 3,(జర్నలిస్ట్ వార్త): వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ పాఠశాల వజ్రోత్సవ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మొదటి మహిళ ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రి బాయి పూలే 194వ, జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సామాజిక కార్యకర్త మోడెం కుమారస్వామి మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే బలహీన వర్గాలు, సామాజికంగా వెనుకబడిన, పేద మహిళలకు విద్య నేర్పించడంలో ఎనలేని కృషి చేశారని అన్నారు. ప్రత్యేకంగా మహిళలకు పాఠశాలలను ప్రారంభించి, స్త్రీ జనావధరణకు కృషి చేశారని తెలిపారు. ఆ విధంగా వారు చేసిన సేవలను గుర్తిస్తూ, ప్రభుత్వాలు వారి పుట్టిన రోజును మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం ఆనందదాయకమని వారు కొనియాడారు. ఈ వేడుకల్లో భాగంగా గ్రామంలోని ఉన్నత, ప్రాథమిక పాఠశాల, ప్రైవేటు పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలోని మహిళా ఉపాధ్యాయినీలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వజ్రోత్సవ కమిటీ నుండి మోడెం కుమారస్వామి, రాయపురపు కుమారస్వామి, ఎద్దు సత్యం, పోశాల వెంకన్న, నాంపల్లి యాకయ్య, పోశాల సురేష్, పెండోట మహంత్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.